రాజన్న సన్నిధిలో శంకర జయంత్యుత్సవాలు

వేములవాడ టౌన్, మే 9: వేములవాడ రాజన్న ఆలయంలో గురువారం శంకరజయంత్యుత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఐదురోజులపాటు జరిగే ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్, మే 9: ప్రభుత్వ వైద్యుడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్(టీటీజీడీఏ) జిల్లా అధ్యక్షుడు బైరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా దవాఖాన ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ వైద్యుడిపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలన్నారు. ఇక్కడ టీటీజీడీఏ వైద్యులు అరుణ్‌కుమార్, సుప్రియ, సాంబరాజు, సంతోష్‌కుమార్, శృతి, సాయికుమార్, సుగుణ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

పనులు పూర్తి చేయాలి

కలెక్టరేట్, మే 9: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన స్కూళ్లలో మరమ్మతు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. స్కూళ్లు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఈఈలతో గురువారం వీసీ నిర్వహించారు. స్కూళ్లలో విద్యుత్ సరఫరాలో లోపాలు సరి చేయాలని, ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రగతి ప్రదాతకు పట్టంగట్టండి

- కారుకు ఓటేద్దాం.. వినోద్‌ను గెలిపిద్దాం
- ఊరూరా బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన

గంభీరావుపేట: జగదాంబతండాలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

సిరిసిల్ల రూరల్, మే 9: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఓటర్లను కోరారు. గురువారం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్, గోపాలరావుపల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వారికి అల్పాహారం అందించారు. తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, తంగళ్లపల్లి టౌన్ అధ్యక్షుడు బండిజగన్ ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, అంకారపు అనిత, పడిగెల రాజు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాట్ల మధు, వేణుగోపాలరావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మీరాల భాస్కర్‌యాదవ్, రాంరెడ్డి, బియ్యాల కొండాల్‌రావు, జవహర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రభాకర్, నరేశ్, మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాగ యాదగిరి, గుండు ప్రేమ్, అనిల్‌గౌడ్, రామాగౌడ్, కిషన్, దుర్గాప్రసాద్ ఉన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, రాజీవ్‌నగర్, ముష్టిపల్లి, చిన్నబోనాల, పెద్దబోనాల, సర్దాపూర్‌లలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఓగ్గు ఉమ,రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, ఎరవెల్లి వెంకటరమణారావు, బాల రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట, మే 9: పార్లమెంటులో మన పాంత సమస్యలపై గళమెత్తి మాట్లాడుతూ పని చేసే నాయకుడు వినోద్‌కుమార్‌కు పట్టం కడుదామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని జగదాంబతండాలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండూరి పాల్గొన్నారు. గతంలో ఎంపీగా వినోద్ అందించిన సేవలు, తీసుకవచ్చిన నిధులు తదితర అంశాలపై గిరిజనులకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్ రెడ్డి, గంద్యాడపు రాజు, బాల్యానాయక్, అంబర్‌సింగ్, గడ్డి హరీశ్ ఉన్నారు.

వినోద్‌కు మద్దతుగా కదిలిన మహిళలు

గంభీరావుపేట, మే 9: మండల కేంద్రంలో గురువారం రాత్రి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తూ కరీంనగర్ ఎంపీగా బోయిన పల్లి వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మహిళలు ముక్త కంఠంతో జైకొట్టారు. అనంతరం వారు వార్డుల్లో కలియదిరిగి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, పట్టణాధ్యక్షుడు వెంకటియాదవ్ తదితరులు ఉన్నారు.

ఉద్యమ నేతకు పట్టంగట్టాలి

ఎల్లారెడ్డిపేట, మే 9: తెలంగాణ ఉద్యమకారుడు, అభివృద్ధి ప్రదాత బోయినపల్లి వినోద్‌కుమార్‌కు పట్టంగట్టాలని బీఆర్ఎస్ మహిళానేత తుల ఉమ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం బొప్పాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అలాగే గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరంగా చేశారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

చందుర్తి, మే 9: అభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కు పట్టంగట్టాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం మండలం లోని ఆశిరెడ్డిపల్లె, నర్సింగాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వినోద్ ను ఆదరించాలని ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కోఆప్షన్ మెంబర్ బత్తుల కమలాకర్, మాజీ సర్పంచులు రాపల్లి గంగాధర్ , మరాటి మల్లిక్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేశ్, శ్రావణ్ ఉన్నారు.

ఇల్లంతకుంట, మే 9: వినోద్‌కు మద్దతుగా ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దలింగాపూర్, పొత్తూరు, వెల్జీపూర్ గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారుకు ఓటేయాలని కోరారు. వినోద్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో ఉగుడుతల వెంకటేశం, కిషన్‌రెడ్డి, మీసరగండ్ల అనిల్, బాబు, బొప్ప శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, సాదుల్, రఘు ఉన్నారు.

వేములవాడ రూరల్: నమిలిగుండుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట: వినోద్‌కు మద్దతుగా భారీ ర్యాలీ తీస్తున్న మహిళలు

ముస్తాబాద్, మే 9: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం తారస్థాయికి చేరింది. గురువారం ఎంపీపీ జనగామ శరత్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత కల్వకుంట్ల గోపాల్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, పోతుగల్ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వినోద్‌కుమార్‌ను గెలిపించి అభివృద్ధికి చోటివ్వాలని కోరారు. ప్రచారంలో కొమ్ము బాలయ్య, చీటీ వెంకట నర్సింగరావు , సర్వర్‌పాషా, నర్సింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు బత్తుల అంజయ్య, మల్లేశ్‌యాదవ్, రమేశ్‌రెడ్డి, తన్నీరు గౌతంరావు, గాడిచెర్ల దేవయ్య, దమ్మ రవీందర్‌రెడ్డి, అన్వర్, యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షురాలు దబ్బెడ రేణుక, గాండ్ల సుమతి, కుర్ర సావిత్రి, మహిళా నాయకులు తదితరులు ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలి..

వేములవాడ రూరల్, మే 9: కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని టెక్స్‌టైల్ పవర్‌లూమ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుడూరి ప్రవీణ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, ఏశ తిరుపతి, గడ్డం హన్మాండ్లు, లక్ష్మణ్, అంజన్‌కుమార్, శంకర్, అంజి, చంద్రయ్య, నారాయణ, రవీందర్‌రెడ్డి, వంశీ, నరేశ్ ఉన్నారు.

కోనరావుపేట, మే 9: కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. వట్టిమల్ల గొల్లపల్లిలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గోపు పరశురాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు చీటి సంధ్య ఉన్నారు.

రుద్రంగి, మే 9: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా గురువారం రుద్రంగి 91, 96వ బూత్‌ల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే వినోద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మంచె రాజేశం, చె ప్యాల గణేశ్, గొల్లెం నర్సింగ్, తలారి నర్స య్య, దయ్యాల నారాయణ, మరిగడ్డ నరేశ్, విజేయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: ఉపాధి కూలీలకు అల్పాహారం అందిస్తున్న చిక్కాల

ఇల్లంతకుంట: ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి: ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మహిళా నేత తుల ఉమ

రుద్రంగి: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, Radhika Chandrayya Gundla, W/o Satheesh Ganagoni, R/o. 3-13, Singaram, Koratlapet, Rajanna siricilla, Telangana-505305, have changed my name to Sanjana Ganagoni, vide affidavit date. 21.03.2024, for all purposes in future.
NTK-311458

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కేసీఆర్ రోడ్‌షోను జయప్రదం చేయండి

బొట్టు పెట్టి మహిళలను ఆహ్వానిస్తున్న ఎంపీపీ మానస

సిరిసిల్ల రూరల్, మే 9: సిరిసిల్లలో శుక్రవారం సాయంత్రం జరిగే కేసీఆర్ రోడ్ షోకు కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థివినోద్‌కుమార్‌కు మద్దతుగా కేసీఆర్ రోడ్‌షో నిర్వహిస్తున్నారని, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు భారీగా పాల్గొనాలని కోరారు. తంగళ్లపల్లిలో ఎంపీపీ పడిగెల మానస, మాజీ సర్పంచ్ అంకారపు అనిత, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్ ఇంటింటా తిరుగుతూ, మహిళలకు బొట్టు పెట్టి కేసీఆర్ రోడ్‌షోకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పూసపల్లి సరస్వతి, కోడి అంతయ్య, పడిగెల రాజు, మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, మీరాల భాస్కర్ యాదవ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, గుండు ప్రేమ్ కుమార్,ఆవునూరి వెంకట్రాములు, బండి జగన్, సిలువేరి చిరంజీవి ఉన్నారు.

ప్రాణం తీసిన కరెంట్ ఉచ్చు

- చేపల వేటకు వెళ్లి యువకుడి దుర్మరణం
- సింగారంలో విషాదం

బాలకిషన్ (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మే 9: చేపల కోసం పెట్టిన కరెంట్ ఉచ్చుకు ఓ యువకుడు బలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ముత్యాల బాలకిషన్(36) ఊరి శివారు వాగులోని చెక్ డ్యాంలో అదే గ్రామానికి చెందిన బొమ్మడి శంకర్, పూట కుల్ల సుధీర్ బాలకిషన్‌తో కలిసి చేపలు పట్టేందుకు వెళ్లారు. కరెంట్ ఉచ్చు పెట్టి చేపలు పడుతుండగా బాలకిషన్ కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతడితో వెళ్లిన శంకర్, సుధీర్ పారిపోయారు. ఈ ఘటనపై ఇంట్లో ఉన్న తన భర్తను చేపల వేటకు తీసుకెళ్లిన ఇద్దరిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని బాలకిషన్ భార్య కావ్య ఠాణాలో ఫిర్యాదు చేసింది. దీంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. బాలకిషన్‌కు ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న తోట ఆగయ్య, చిత్రంలో తుల ఉమ

బీఆర్ఎస్‌లోకి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

వీర్నపల్లి, మే9: మండలంలోని ఎర్రగడ్డతండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 30 మంది నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే వినోద్‌ను గెలిపించాలని కోరారు. గతంలో వీర్నపల్లి మండలాన్ని వినోద్ దత్తత తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మితే నిండా మునుగుడు ఖాయమన్నారు. నేడు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే కేసీఆర్ రోడ్‌షోకు గిరిజనులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో అప్షన్ చాంద్‌పాషా, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, బోనాల శ్రీధర్, నేతలు గజన్, జగ్మల్, రాజునాయక్, కల్యాణ్, ఉన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

కలెక్టరేట్, మే 9: సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సిరిసిల్ల ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులకు ఈ నెల 12 న ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, 13న రిసెప్షన్ సెంటర్ల వద్ద నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. సిరిసిల్ల ఏఆర్ఓలో మొత్తం 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, రిజర్వ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ నెల 12 న ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ మధ్యాహ్నంలోగా పూర్తి చేస్తామన్నారు. ఆయా సిబ్బంది తమకు కేటాయించిన వాహనంలోనే సెంటర్లకు వెళ్లాలని సూచించారు. 13న రిసెప్షన్ సెంటర్ల వద్ద తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పీఓలు ఇవ్వాల్సిన పత్రాలు అన్ని తీసుకొని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించాలని, రిసెప్షన్ సెంటర్ బాధ్యులు అన్ని పత్రాలు జాగ్రత్తగా చూసుకొని తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, మాస్టర్ ట్రైనర్ మహేందర్‌రెడ్డి ఉన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- రుద్రంగిలో పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టు తనిఖీ

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రుద్రంగి, మే 9: పార్లమెంట్ ఎన్నికల వేళ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. గురువారం మండలంలోని క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలతో పాటు రుద్రంగి చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎస్ఎఫ్ బలగాలు మోహరిస్తామని వెల్లడించారు. నిర్ణీత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్ ఉన్నారు.

మీకు వచ్చిన ఓట్లు మీ అభ్యర్థికి వస్తాయా?

- కాంగ్రెస్ ఎమ్మెల్యే 'ఆది'కి చల్మెడ సవాల్
- బండి సంజయ్ అసమర్థుడు
- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహారావు

వేములవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, మే 9: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాధించిన ఓట్లు ఈ నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థికి వస్తాయా? అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సవాల్ విసిరారు. గురువారం వేములవాడలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 72 వేల ఓట్లు సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థికి కూడా ఇదే స్థాయిలో ఓట్లు తీసుకువచ్చి నిజమైన కాంగ్రెస్ పార్టీ సైనికుడని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. పార్ల మెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం ఈ విషయం తేలిపోతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఏర్పడ్డదని మండిపడ్డారు. ఐదు నెలల్లోనే గ్యారెంటీలు అమలు చేయక చేతులెత్తేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని చెప్పారు. రైతులకు కరెంట్, నీళ్లు ఇవ్వక పోగా రైతు భరోసా అమలు కావడం లేదని కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు మాత్రమే అమలు అవుతుందని చెప్పారు. ఇంతకాలం ఆపి మళ్లీ ఇప్పుడు రైతుబంధు వేశాడని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వేస్తామన్నప్పుడు అభ్యంతరం తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్నికల సమయంలో ఇచ్చి వారి నుంచే ఒకరి ద్వారా ఫిర్యాదు చేయించి నిలిపివేయించాడని ఆరోపించారు. జిల్లాలను కుదించేందుకు సీఎం కమిటీ వేశానని చెబుతున్నారని, కొట్లాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఆది శ్రీనివాస్ కట్టుబడి ఉన్నాడా ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 రుణమాఫీ కూడా ఉత్తముచ్చటేనని విమర్శించారు. ఇక దక్షిణ భారతదేశంలో ఆదాయాన్ని ఉత్తర భారత దేశంలో ఖర్చు పెడుతున్న ప్రధాని మోదీ మొదటి నుంచి దక్షిణాది మీద వివక్ష చూపుతున్నారన్నారు. దక్షిణ కాశీ అయిన రాజన్న ఆలయాన్ని దర్శించుకున్న మోడీ అభివృద్ధికి మాత్రం ఒక్క రూపాయి కేటాయించకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధాని హోదాలో మోడీ వస్తే కనీసం అభివృద్ధికి నిధులు అడగలేని అసమర్థుడు బండి సంజయ్ అని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో ఎంపీగా పని చేసిన వినోద్‌కుమార్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి నిధులు సాధించిన విద్యావేత్తగా మరోసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను గెలిపించుకుందామని కోరారు. శుక్రవారం సిరిసిల్లలో జరిగే కేసీఆర్ రోడ్ షోకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రెండో పేపర్ ఎక్కడిది..

పదో తరగతిలో మొదటి పేపర్ ఆది శ్రీనివాస్ పాస్ అయినట్లుగానే రెండవ పేపర్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు గెలిపించాలని వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను చల్మెడ తిప్పికొట్టారు. రెండేండ్ల క్రితమే పదవ తరగతి పేపర్లను ఒకటికి కుదించారని చెబుతూ ఒకటి మాత్రమే పాసయ్యారని మరొకటి మీకు అవకాశం లేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాం తికుమార్, కౌన్సిలర్లు నిమ్మశేట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేశ్, నేతలు ఏశ తిరుపతి, గడ్డం హనుమాన్లు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, రామతీర్థపు రాజు, పైడి శ్రీనివాస్, కొండ కనుకయ్య, కమలాకర్‌రెడ్డి, ప్రేమ్‌చారి, అఫ్రోజ్, భాస్కర్, సందీప్ ఉన్నారు.

'ఏకలవ్య'లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, మే 9: ఉమ్మడి జిల్లాలోని తెలంగాణ రాష్ట్